నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 26, మార్చి 2024 పేజీలు - 8


జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో సోమవారం ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఎస్పీ చందన దీప్తి, ఏఎస్‌పి రాములు నాయక్, డి.ఎస్.పి కె. శివరాం రెడ్డి, వన్ టౌన్ సిఐ సత్యనారాయణలు పాల్గొన్నారు.

# పిల్లల మధ్యన హోళీ వేడుకలలో కలెక్టర్

చివ్వెంల, మేజర్‌న్యూస్ : హోలీ పండుగను అందరూ సన్నిహితులు బంధువుల మధ్య జరుపుకునే హోలీ పండుగను జిల్లా కలెక్టర్ సమీకృత బాలుర వసతి గృహంలో జరుపుకున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూర్యాపేట పట్టణంలోని కుడకుడ ప్రాంతంలో గల సమీకృత బాలుర వసతి గృహంలో పిల్లల మధ్యన హోలీ ఉత్సాహంగా జరుపుకున్నారు. రసాయనికి రంగులను వదిలేద్దాం-సహజమైన రంగులనే వాడుకుందాం అంటూ కలెక్టర్ అందరికి సహజరంగులను అద్దారు. పిల్లలు ఆనందోత్సవాలలో హోలీని కలెక్టర్‌తో ఆడారు. కలెక్టర్ అందరికీ స్వయంగా స్వీట్లు, పండ్లు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలందరూ ఎడాది పొడవును ఎదురు చూసే పండగ హోలీ పండుగ అని ఈ సందర్భంగా తెలిపారు. పండుగలతో పాటు చదువులు కూడా బాగా చదివి మన జిల్లాకు మంచిపేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న పిల్లలకు మిగిలిన పరీక్షలను కూడా మంచిగా రాస్తూ మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. కురుమర్తికి చెందిన రూపాని జితేందర్ పదవ తరగతి సూర్యాపేట దురాజ్పల్లికి చెందిన చలిగంటి అభిషేక్ పదవ తరగతి వీరు మాట్లాడుతూ ఒక జిల్లా పాలనాధికారి మా వద్దకు వచ్చి



హోలీ పండుగను మా మధ్యలో జరుపుకోవడం మాకు చాలా అనందాన్నించ్చిందని మా బ్యాచ్‌కి మాత్రమే ఈ అదృష్టం దక్కిందని వారు తెలిపారు. ఈ సన్నివేశాన్ని, పండుగను మా జీవింతంలో మర్చిపోలేని సంఘటనగా మిగులుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నాగేందర్, వాచ్‌మెన్ వెంకట్ రాములు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మగ శిశువు లభ్యం

## మానవత్వం మంటగలిసే సంఘటన

## అప్పుడే పుట్టిన మగ శిశువుని వదిలి వెళ్లిన దుశ్చర్య



చండూర్, మేజర్‌న్యూస్ : మానవత్వం మంటగలిసే సంఘటన అప్పుడే పుట్టిన మగ శిశువుని వదిలి వెళ్లిన సంఘటన మండలంలోని బంగారిగడ్డ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానిక స్త్రీలు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన రైతు సుంకరి యాదయ్య వ్యయసాయ భూమిలో అప్పుడే పుట్టిన మగ బిడ్డను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. ఈ మేరకు ఆ గ్రామస్తులు చూసి వెంటనే పోలీసులకు, సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు చేరుకొని 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం నల్లగొండలోని ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. శిశువును నల్లగొండలోని ప్రభుత్వ హాస్పిటల్‌కి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ విషయం గురించి ఆ గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# యాదాద్రి ఆలయంలో ఘనంగా వసంతోత్సవ వేడుకలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచ నరసింహులుగా విరాజిల్లుతున్న యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో మహా పవిత్ర రోజైన పాల్గుణ శుద్ధమి పౌర్ణమి రోజున సోమవారం సాయంత్రం వసంతోత్సవాన్ని నిర్వహించారు. హెూలీ పండుగనుపురస్కరించుకుని స్వామి అమ్మ వారులను పట్టు వస్త్రాలు, ప్రత్యేక ఆభరణాలను, వివిధ రకాల పుష్పాలతో దివ్య మనోహరంగా అలంకరించి సేవను ఆలయ తిరు వీధుల్లోలో ఊరేగింపు చేపట్టి, ఆలయ అర్చకులు, వేద మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి వసంతోత్సవ వేడుకను జరిపారు. సుమారు గంటపాటు ఉత్సవం కొనసాగింది. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కాండూరీ వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు సురేంద్రా చార్యులు ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## - 28 తేదీ గురువారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం - 30వ తేదీ శనివారం రథోత్సవం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల, మాల్ వెంకటేశ్వర్‌నగర్ కొండపైన ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 27వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి ధర్మకర్తలు తెలిపారు. ప్రతిరోజు దేవత యాగాలు, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఏడు రోజులు వెంకటేశ్వర స్వామి కొండపైన మహా అఖండ జ్వాల దీపం వెలుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం తోపాటు గణపతి శివాలయం హనుమాన్ దేవాలయాలను కలర్లు వేసి సుందరంగా అలంకరిస్తున్నారు. ఏడు రోజుల పాటు ఉత్సవాలు గతంలో కనివిని రీతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ తెలిపారు. ఇట్టి ఉత్సవాలకు మంత్రులతో పాటు, స్థానిక శాసనసభ్యులు, అధికారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు వస్తున్నట్లు భద్రతలకు చింతపల్లి పోలీసు వారి సహకారం కోరుతున్నామని వారు తెలిపారు. శ్రీవారి దేవాలయం నూతన నిర్మాణం సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో దాతల సహకారంతో నిర్మిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. 27వ తేదీ బుధవారం లక్ష్మీ గణపతి హెూమం, 28వ తేదీ గురువారం ఉదయము సుదర్శన హెూమం సాయంత్రం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, 29వ తేదీ శుక్రవారం లక్ష్మీ నరసింహ మూలమంత్ర హెూమం, 30వ తేదీ శనివారం ఉదయము మండపారాధనలు ఉదయం ఎనిమిది గంటలకు రథోత్సవం పెద్దతేరు సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం, 31వ తేదీ ఆదివారము శ్రీరామ తారక ,మన్య పాశుపత హెూమం, సాయంత్రం 6:30కు శ్రీ వెంకటేశ్వర స్వామి తులాభారం, ఏప్రిల్ ఒకటో తేదీ సోమవారం రుద్ర హెూమము పంచసూక్త హెూమము, సాయంత్రము శ్రీ రుక్మిణి సత్యభామ సహిత వేణుగోపాల స్వామి వారి కళ్యాణం, రెండవ తేదీ మంగళవారం ఆవాహిత హెూమం, మూల మంత్ర హెూమం, చక్రతీర్థము, మహా పూర్ణాహుతి, చివరి రోజు సాయంత్రం ఉత్సవమూర్తుల ఊరేగింపు శోభయాత్ర ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.



# ఆనందోత్సవాలతో హెూలీ పండుగను జరుపుకున్న కుందూరు రఘువీర్



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ హెూలీ సందర్భంగా ఆయన నివాసంలో యువజన కాంగ్రెస్ నాయకులతో, మహిళల సోదరి మనులతో నాగార్జునసాగర్ నాయకులతో ఆనందోత్సవాలతో హెూలీ పండుగను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరూ. సుఖ సంతోషాలతో ఆయురారో గ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. నల్గొండ జిల్లా ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కొండమల్లేపల్లిలో ఘనంగా హోలీ







కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. హోలీ సందర్భంగా పట్టణంలో మహిళలు, చిన్నారులు,పెద్దలు, మహిళా ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు అన్న తేడా లేకుండా హోలీ పండుగ సందర్భంగా రంగులను చల్లుకుంటూ, డిజె సౌండ్ పాటలు చిన్నారులను ఆకట్టుకుంటూ, డాన్సులు వేసుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. దేవరకొండ రోడ్డులోని జనప్రియ గార్డెన్లో చిన్నారులకు ప్రత్యేక రైన్ డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి డిజె పాటలతో చిన్నారులు కేరింతు వేస్తూ డాన్సులు వేస్తూ రంగులు వెదజల్లుకుంటూ హోలీ సంబరాలను నిర్వహించారు. నల్గొండ రోడ్డులో శివజ్యోతి నగర్‌లో యువకుల సంబరాలు, జేబీ గార్డెన్లో మహిళల హోలీ సంబరాలు, చౌరస్తాలో ప్రజా ప్రతినిధులు నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలపుకున్నారు.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు. మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు వుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు.

# గడ్డివాము దగ్ధం





మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పన్నాల శ్రీనివాసరెడ్డి బావి దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు బాధ్యత లేకుండా సిగరెట్ తాగి పడేయడం వల్ల కంచకి నిప్పంటుకొని గడ్డివాము దగ్ధమైనట్లు బాధితుడు సోమవారం విలేకరులకు తెలిపారు. చెంతనే కోళ్ల ఫామ్, కోతకు వచ్చిన వరిచేను ఉన్నదని, ప్రమాదవశాత్తు అక్కడికి మంటలు వ్యాపించినట్లయితే కొన్ని ఎకరాల వరకు పంట కాలిపోయేదని సకాలంలో ఫైరింజన్ రావడం వల్ల నష్టాన్ని నివారించగలినట్లు తెలిపారు.

# ఒకే భాష ఎవరి కోసం..?

***"జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్చల జలధితరంగ!"...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలుపుతుంది. ఇది అమిత్‌షా బృందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది భారతీయ సాంస్కృతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందూత్వలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృతమైనదీ ఈ దేశం. "భిన్నత్వంలో ఏకత్వమ"నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!? ఇది ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నిక అనే ఆర్ఎస్ఎస్ భావజాలంలోంచి పుట్టుకొచ్చిన కుతంత్రం. ఈ కుతంత్రాలను గ్రహించి ఎండగట్టడం ద్వారా మాత్రమే ఈ దేశ ఐక్యత కాపాడుకోగలం.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యంగం నిర్ధేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న కారణంగా నేడు ప్రజలలో ఆకలి, అశాంతి పెరిగిపోతున్నాయి. ప్రజల ఆలోచనలను ఆవైపు నుంచి మళ్లించకుంటే వాళ్ళు తిరగబడడం ఖాయం. అప్పుడు మొదటికే మోసమొస్తుంది. ప్రజల ఆలోచనలను మొద్దుబార్చేందకు, దారితప్పించేందు మూఢత్వమే మేలైన మార్గం. అందుకే ఆ మార్గాన్ని ఎంచుకున్నారు.

అవును! ఇదంతా ఎవరో ప్రజ్ఞాసింగ్ లాంటి కొందరు వ్యక్తులు చేస్తున్న నేరం కాదు. ఇదొక వ్యవస్థీకృత నేరం. చాలా పద్ధతిగా, పకడ్బందీగా, జాగ్రత్తగా, సంస్థాగతంగా చేస్తున్న వ్యవస్థీకృతం నేరం. ఇందులో ప్రజ్ఞా సింగ్ లాంటి వాళ్ళు తెరముందటి పాత్రధారులు. ఇలాంటి సుశిక్షుతులైన పాత్రధారులు ఇప్పుడు మన దేశంలో తెరముందు, వెనుక లక్షల మంది ఉన్నారు. వీరి చేతుల్లోనే ప్రజలల్లో శాస్త్రీయ, హేతువాద భావజాలన్ని పెంచి, వారిముందు వెలుగు దారులు పరవాలని ప్రయత్నిస్తున్న కల్బుర్గీ, దబోద్కర్ లాంటి మానవతా మూర్తులు దారుణంగా చంపబడుతున్నారు.

శాస్త్రీయతకు, హేతువుకు తమ భావజాలం చుక్కెదురని, ప్రజలు మూఢత్వాన్ని వీడితే తాము మనుగడ సాగించడం అసాధ్యమనీ కమలనాథులకు, వారి సోదరులైన సంఘ్ పరివార్ శక్తులకూ మాబాగా తెలుసు. కాబట్టే, అనుక్షణం ప్రజలను మూఢత్వంలో ముంచేందుకు ప్రయత్నిస్తున్నారు. వీరిని ఎదుర్కోకుంటే, ప్రజలనుంచి వీరిని వేరు చేయకుంటే ఈ దేశం చీకటి యుగంలోకి తిరిగి పయనిచడం తథ్యం. ఈ నేపథ్యంలో ఈ ప్రజా వ్యతిరేక శక్తులను ప్రతి చోట, ప్రతిఘటించడం ప్రగతిశీల శాస్త్రీయ శక్తుల కర్తవ్యం.

# ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకక్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు పూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.

ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పార్లమెంటులో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న 370 ఆర్టికల్‌ను ఎత్తేయడానికి మోడీ సర్కారుకు తోడ్పడ్డాయి. తద్వారా తాము కూర్చున్న కొమ్మను తాము నరుక్కోవడమే అయ్యింది. ఇలా అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు, రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రెండూ మద్దతునిచ్చాయి. ప్రధానంగా సమాచార హక్కు చట్టం కోరలు పీకేసీ, తాము ఆడిందే ఆటా పాడిందే పాటగా ప్రభుత్వాన్ని నడపాలని భావించారు మోడీ, షా ద్వయం. టీఆర్ఎస్, వైసీపీల మద్దతును కూడగట్టుకుని ప్రజావంచకంగా వ్యవహరించారు. ఆ బిల్లు సవరణతో ఆర్టీఐ కమిషనర్ల వ్యవహారాలకు సంబంధించిన అధికారాన్ని రాష్ట్రాలు కోల్పోయాయి. కమిషనర్ల జీతభత్యాలను నిర్ణయించడంతోపాటు, ఆ పోస్టుల పదవీకాలాన్ని ఎప్పుడంటే అప్పుడు కుదించే అధికారం, కమిషనర్లను యిష్టారాజ్యంగా తొలగించే, మార్చే అధికారాన్నీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుంది. రాజ్యసభలో సమాచార బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరిన టీఆర్ఎస్, ఆ తర్వాత లోక్‌సభలో మాటమార్చి యూటర్న్ తీసుకుని బీజేపీకి ఓటేసింది. అంటకాగింది. తలొంచింది. ప్రశ్నించడం మానేసింది.

ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మయిన హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌ను రద్దు చేయడం ద్వారా టీఆర్ఎస్ నియంతృత్వ పోకడలను తనంతట తాను బయటపెట్టుకుంది. దీనిపై ప్రజాఉద్యమాలు వెల్లువెత్తి ధర్నాచౌక్ తిరిగి తనగొంతును వినిపిస్తున్నది. తాజాగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు రాష్ట్ర రాజధానిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ "ప్రశ్నించే హక్కు.. ప్రాథమిక లక్షణం" అని వ్యాఖ్యానించారు. మరో అడుగు ముందుకేసి "నాతో ఉంటే దేశభక్తుడు.. లేకుంటే దేశద్రోహి ముద్ర" అనే రీతిలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవహరిస్తున్నదని కూడా విమర్శించారు. మంచిదే. ఆశ్చర్యంగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ, ప్రజలకు ఊతమిస్తున్న ఆర్టీఐ చట్టం కోరలు పీకేందుకు ఓటేసిన అంశం యిక్కడ గమనార్హం. అయితే టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ విషయంలో ఒక్కమాటా మాట్లాడకపోవడం, హుటాహుటిన ప్రత్యేకవిమానంలో తన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌ని ఢిల్లీకి పంపి అనుకూలంగా ఓటేయించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ప్రజావ్యతిరేక చట్టాలు, బిల్లుల విషయంలో బీజేపీని పార్లమెంటులో ప్రశ్నించకుండా, పోరాడకుండా ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడగలు గుతారు? రాష్ట్రాల హక్కులను ఎలా రక్షించగలుగుతారు? బీజేపీ తెచ్చిన ఆర్టీఐ చట్టంలోని నిబంధనలు ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏవిధంగా నష్టమో సవివరంగా చెబుతూ కేంద్ర సమాచార కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ తెలంగాణ, ఏపీ, ఒడిశా ముఖ్యమంత్రులకు స్వయంగా లేఖలు రాశారు. అయినా ఆయా రాష్ట్రాల సీఎంలకు చీమకుట్టినట్టయినా అనిపించలేదు సరికదా తమ అధికారాలను తామే కేంద్రానికి అప్పగించడంతోపాటు కాశ్మీర్ ప్రజలకు సమాచార హక్కు చట్టమే లేకుండా చేసిన చరిత్ర బీజేపీది, దానికి మద్దతిచ్చిన టీఆర్ఎస్, వైసీపీది కూడా. రాష్ట్రానికి ఆయా సమస్యల పరిష్కారం కోసం నిధులను రాబట్టడంతోపాటు నిజామాబాద్ ప్రజల చిరకాల కోరికయిన పసుపుబోర్డు ఏర్పాటుకు కేంద్రాన్ని నిలదీయడంలో టీఆర్ఎస్ విఫలమైంది. దేశంలో మతసామరస్యాన్ని చెరబడుతూ, యావత్ కాశ్మీర్‌ను ఓపెన్ ఎయిర్ జైల్ చేసిన బీజేపీకి వత్తాసు పలకడం ద్వారా టీఆర్ఎస్ ద్వంద్వ విధానాన్ని పాటిస్తున్నది. ఈ సంగతిని ప్రశ్నించడంలో తెలంగాణ రాష్ట్రాధినేత మిన్నకుండి పోతున్నారు. బీజేపీ వికృత చేష్టలను, చర్యలను ప్రశ్నించడంలో, అడ్డుకోవడంలో టీఆర్ఎస్ పాత్ర అంతంత మాత్రమే... పైపైన తిట్టడం, కీలకాంశాల్లో చేతులు కలపడం, కారు కిందకు నీళ్లు రావడం ఖాయమని రాజ కీయ విశ్లేషకులే సెలవిస్తున్న సంగతి పరిశీలనలో ఉండాలి సుమా..!

సూర్య



### దళిత మహిళ హత్య ఉదంతం పై సమగ్ర విచారణ జరిపి

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం





**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ముప్పిడి పిచ్చమ్మ అనే దళిత మహిళను హత్య చేసిన ఉదంతంపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నల్లగొండ జిల్లా కమిటీ కార్యదర్శి పాలడుగు నాగార్జునా నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తికి ఫిర్యాదు చేశారు. దళిత మహిళ అయిన ముప్పిడి పిచ్చమ్మ గత నాలుగు రోజుల క్రితం అదృశ్యమై మార్చి 24న అదేగ్రామంలోని ఒక పాత బావిలో శవమై తేలడం జరిగింది. ఇట్టి ఘటనపై సమగ్రమైన విచారణ జరిపి దోషులపైన హత్యానేరం కింద కేసు నమోదు చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించగలరు.

# మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో అన్నదానం





కోదాడ, మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ హాజరై అన్నదానం ప్రారంభించారు. పూజల్లో పాల్గొన్నారు. పట్టణ ఎస్సై శ్రీకాంత్ గౌడ్, కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్ పాల్గొన్నారు. మణికంఠ స్టోర్స్ నిర్వాహకుడు అర్వపల్లి మణి నాగేందర్ మాట్లాడుతూ 1500 మందికి అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, మహాలక్ష్మయ్య, గురుస్వాములు, అర్చకులు వివేక్ పాల్గొన్నారు.

# చేకూరి రాములు మృతి తీరని లోటు



నడిగూడెం,మేజర్‌న్యూస్:చేకూరి రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్ లు అన్నారు.సోమవారం మండలం లోని తెల్లబల్లి లో నిర్వహించిన రాములు దశదిన ఖర్మ లో పాల్గోని మాట్లాడారు.రాములు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.రాములు పార్టీ విజయానికి చేసిన సేవలను స్మరించారు. ఈకార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్,గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్,నలమద వీరబాబు,నాగరాజు,విజయ్,శ్రీకాంత్ వంశీ పాల్గొన్నారు.

# ఆర్ఎంపిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

### జిల్లా అధ్యక్షులు భుజంగ రావు

### ఆర్ఎంపీల సంఘం మునగాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండవ శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక



మునగాల, మేజర్‌న్యూస్ : ఆర్ఎమ్‌పిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు భుజంగ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఆర్ఎమ్‌పీలు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం మండల అధ్యక్షులు ఎరుకలశ్రీశైలం గౌడ్ ఆధ్వర్యం లో మునగాల మండల వ ర్కింగ్ ప్రెసిడెంట్ గా మండవ శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతగాని రవి బాబు,నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఉపేంద్ర ప్రసాద్, కోదాడ మండల అధ్యక్షులు శ్రీను,ఆర్ఎమ్‌పీలు జాని, ఆదినారాయణ, అనీల్ గౌడ్, ఖాదర్,చారిశివ గౌడ్,నాగరాజు గౌడ్,ఖాజా మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టళ్ళ మరమ్మత్తులకు నిధులు విడుదల చేయాలి



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 400 ప్రభుత్వ బీసీ హాస్టళ్ల మరమ్మత్తులకై 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. సోమవారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో కొనసాగి బీసీ హాస్టళ్ల మరమ్మత్తులకు ఒక్క నయా పైసా కూడా కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో దాదాపు అన్ని హాస్టల్స్ శిథిలావస్థకు చేరుకున్నాయని, మరుగు దొడ్లు, స్నానపు గదలు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోపు పనులు పూర్తి చేయాలని కోరారు.

# ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు

### రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ఖలీల్ అహ్మద్



నడిగూడేం,మేజర్‌న్యూస్:ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ అన్నారు.ఆదివారం మండల కేంద్రం లోని పాత మసీదు లో మాజీ కోఫ్షన్ సభ్యులు స్వర్గీయ షేక్ అబ్దుల్ రసూల్ జపకార్థం వారి కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు యం.డి హమీద్ రంజాన్ సంధర్బంగా ఉపవాస దీక్షకులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండు వేసవిలో ముస్లిం సోదరులు చేస్తున్న ఉపవాస దీక్షలు విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు సదర్ లతీఫ్ బాబు,మాజీ కోఫ్షన్ సభ్యులు షేక్ జలీల్, మాజీ వార్డు సభ్యులు షేక్ మహిమూద్,నాయకులు ఖలీల్ అహ్మద్,రఫీ,గులాం,జానిమియా పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మండలంలోని దాచారం గ్రామంలో సోమవారం శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, వేదమంత్రాలు మేళతాళాలతో నిర్వహించారు. వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, కిషోర్ శర్మల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా మంగళ, సుప్రభాత, విఘ్నేశ్వర పూజ, నూతన వస్త్రాలంలకరణ, శాంతి కళ్యాణం నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. గ్రామంలో వీధి వీధిన అమ్మవారి ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

# అయ్యప్ప దేవాలయంలో విశేష పూజలు

### హాజరైన ఎర్నేని బాబు, చల్లా రామ్మూర్తి





కోదాడ, మేజర్‌న్యూస్ : అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, ఆలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి అన్నదానం ప్రారంభించి మాట్లాడారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, డైరెక్టర్ ఈదులాపురం శ్రీను, రావెళ్ల కృష్ణారావు, తూముల శివప్రసాద్, కందిబండ మోహన్, మల్లెల రామయ్య, బరాడి రాము, కె అజయ్, నాగరాజు, మహాలక్ష్మయ్య, సైదాచారి, వేదాద్రిబాబు, దివాకర్ శర్మ పాల్గొన్నారు.



**మోత్కూర్ ః** మండలంలోని ముషిపట్ల గ్రామంలో బుగ్గ రామలింగేశ్వర స్వామి గట్టుమీద అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్పస్వామి దేవాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజారు, ఆంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలాదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు





చండూర్, మేజర్‌న్యూస్ : మండలంలో, మున్సిపల్ కేంద్రంలోను సోమవారం హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే తమ గ్రామంలో చిన్నా పెద్ద బేధం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువతీ యువకులు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుని హోలీ పండుగలో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు ఉదయం నుండే చిన్న చిన్న కర్రలతో జాజిరి పాటలు పాడుతూ జాజిరి ఆట ఆడారు. గ్రామంలో వీధులు రంగులమయం అయ్యాయి. నాయకులు ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, వెంకన్న, బీజేపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, కైన్సిలర్లు, జర్నలిస్టులు సంగెపు మల్లేష్, జక్కలి నాగరాజు యాదవ్, తండు సాగర్ గౌడ్, ఎంపిటీసీలు, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గురుభిక్షమయ్య, ట్రస్ట్ కమిటీ చైర్మన్ కోమటి వీరేశం, పులిపాటి ప్రసన్న, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, ధోతి శ్రీను, మహిళలు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల ఎస్ ఆర్ కే



అపార్ట్‌మెంట్‌లో హోలీ సంబరాలు, వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పుట్టినరోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రూట్ కట్ చేసి వాలువాతో ఆమెను సన్మానించారు. క్లబ్ సభ్యులు రంగులు చల్లుకొని ఆట, పాటలతో సంబరాలు చేసుకున్నారు. వైస్ గ వర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్ కొత్త లక్షణ్, వనిత క్లబ్ జోన్ చైర్మన్ వీరవెల్లి శ్రీలత, కోటేశ్వర రావు, డిస్టిక్ ఇంఛార్జ్ కందిబండ వాసంతి, జనరల్ సెక్రటరీ రాచకొండ శ్రీను, వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి నరసింహరావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మీప్రసన్న, సెక్రటరీ చెరుకు కవిత, కందిబండ శ్రీనివాస్, రాంప్రసాద్, ఈగ శ్రీను, ఈగ భాగ్యలక్ష్మి, పద్మ కుమారి వాసవి, వనితా క్లబ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** పట్టణంలోని పోలీస్ స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రిన్సిపల్



జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శ్యాంసుందర్‌ను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ఇన్ స్పెక్టర్ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటోరైటప్ః1

ఘనంగా హోలీ సంబరాలు

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం రాత్రి కామ దహనం చేశారు.సోమవారం హోలీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి.యువకులు,చిన్నారులు ఒకరినొక్కరు రంగులు జల్లుకుంటూ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.సోమవారం సెలవు దినం ప్రభుత్వం ప్రకటించడంతో చిన్నారులు,పెద్దలు హోలీ కేరింతలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,యువకులు,మహిళలు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట పట్టణ, మండల వ్యాప్తంగా సోమవారం హెూలీ



పర్వదిన వేడుకలను ప్రజలు ఉల్లాసంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్ద అనే తారతమ్యాలు లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరి కొన్ని చోట్ల డీజే సౌండ్ల నడుమ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారులు కేరింతలు కొడుతూ, డాన్సులు చేస్తూ సందడి చేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజలు హెూలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, అధికారులు, ఉద్యోగులు వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**మునుగోడు :** హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం మునుగోడులో



హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.భేద భావాలను వీడి పరస్పర ప్రేమ, అభిమానాలను చాటుకొంటూ ఒకరికొకరు మోదుగు పూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకొని ఆనందంతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి జీవితాల్లో నిత్య వసంతం వెల్లివిరియాలనీ ఆకాంక్షించారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హెూలీ రూపంలో స్వాగతం పలికే భారతీయ సంప్రదాయం రమణీయమైనదని తెలిపారు. ఈ వేడుకలలో మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ చైర్మన్ బొడ్డు నాగరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి మల్లేష్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మాధగోని నరేందర్ గౌడ్, పేరుమాల్ల ప్రమోద్ కుమార్, దుబ్బా విజయభాస్కర్,సుఖేందర్, పోలే వెంకటేశ్వర్లు, సిరిగమల హరిబాబు, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** జిల్లావ్యాప్తంగా గల ఉపాధ్యాయ మిత్రులకు, సమస్త ప్రజానీకానికి



టిఎస్‌యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ పక్షాన హోలీ శుభాకాంక్షలు సప్తవర్ణ శోభితమైన ప్రకృతిలో అందరూ సమానమన్న భావనతో, అపరిమితమైన ప్రకృతి సంపదలు గాలి, నీరు, ఎండ అందరికీ సమానంగా తరతమ భేదాలు లేకుండా అందిస్తున్న విషయం మనందరి తెలిసిందే, అదే విధంగా సమాజంలో అందరికీ సమాన అవకాశాలు దొరికి, అందరూ ఎదిగి ఈ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, అభ్యుదయంతో ,ప్రగతిశీల భావనలతో తమ జీవితాలను కొనసాగించాలని, హెూలీ సందర్భంగా ప్రకృతి మనకు అందించే నిజమైన సందేశం అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, ఆడిట్ కన్వీనర్ మురళయ్య, యరనాగుల సైదులు రాఫెల్, సి.హెచ్.సైదులు, కొమర్రాజు సైదులు లక్ష్మీనారాయణ, రాజశేఖర్, రవీందర్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంలో మండంలంలోని వివిధ గ్రామాలలో సోమవారం హెూలీ పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోని హెూలీ పండుగ జరుపుకున్నారు.రామన్నపేట పట్టణంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు డప్పు వాయిద్యాలతో, ఒక్కరిపై మరోకరు రంగులు చల్లుకోని, లడ్డు కిలతే అమ్మాయి కతే అంటు నినాదాలు చేస్తూ హెూలీ పండుగను జరుపుకున్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ప్రజలు, వ్యాపా



రస్తులు, వివిధ పార్టీల నాయకులు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. వివిధ గ్రామాలలో ఉన్న రాజకీయ నాయకులు ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర నాయక్, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, ఎమ్మార్వో, ఎండిఓ, దేవరకొండ డిఎస్పి గిరి, నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్, స్థానిక ఎస్ఐ భీమనబోని యాదయ్య, మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి, రెవెన్యూ ఇన్స్రక్టర్ యాదయ్య, మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మండలంలోని పత్రికా విలేకరులు, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాల్ వెంకటేశ్వరనగర్ ఆలయ కమిటీ చైర్మన్ ఊరే శ్రీదేవి లక్ష్మణ్, వారి కుటుంబ సభ్యులు, గోడకండ్ల వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ ఎ.లక్ష్మమ్మ గోపాల్, చింతపల్లి సాయిబాబా గుడి చైర్మన్ మంచికంటి ధనుంజయ గుప్తా, పీకే మల్లేపల్లి హజ్రత్ అబ్బాస్ దర్గా కమిటీ సభ్యులు, మాల్ శ్రీ వెంకటేశ్వర ఉడిపి హోటల్ యజమాని మంజునాథ్ శెట్టి, పలువురు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మాల్ శ్రీ గాయత్రి పీఠం వ్యవస్థాపకులు సత్య సాయి బాబా శాస్త్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కురుమేడు, పాలెం తండా, చౌల తండా, తక్కల్లపల్లి, రోటిగడ్డ తండా గ్రామాలలో ప్రజలు హెూలీ సంబరాలు నిర్వహించారు. చౌలా తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల నాయకులు ఇస్లావత్ నరసింహ, పాలెంతండాకు చెందిన సీనియర్ నాయకులు నేనావత్ దశరథ గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. తక్కలపల్లి ఎంపిటీసీ పొగాకు శ్రీశైలం, మేతరి యేసు, ముద్దం రవి, కురుమేడు ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, కురుమేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఉప్పు శ్రీశైలం, చిక్కొండ సాయిరాం, నరేష్, ఖలీల్ తదితరులు ఉన్నారు. ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ కాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, పాఠశాల సిబ్బంది సత్యనారాయణ, శంకర్, కళమ్మ, టి.రమేష్, యాదయ్య తదితరులు ఉన్నారు. మాల్ శాంతినికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ భోదాసు శ్రీనివాస్, మాతృశ్రీ హైస్కూల్ అంజన్ గౌడ్, కురుమేడు సెంట్ మేరీ స్కూల్ జాంగిర్, కురుమేడు నవోదయ పాఠశాల కరస్పాండెంట్ జంగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ



గ్రామాలలో హోలీని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కులమతాలకతీతంగా, చిన్న పెద్ద అనే తేడా లేకుండా రంగురంగుల కుంకుమలు, ఆనందోత్సహాల మధ్యన ఉత్సాహంగా జరుపుకున్నారు. ఒకరినొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**తుంగతుర్తి :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు వివిధ గ్రామాల్లో యువకులు మహిళలు చిన్నారులు సోమవారం ఉదయం నుండే గ్రామాల్లోని వీధుల్లో తిరుగుతూ హెూలీరంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామాలలో హెూలీ సంబరాలతో వీధులన్నీ రంగుల మయమైపోగా యువకులు చిన్నారులు విద్యార్థులు మహిళలు తమ వయసుతో భేదం లేకుండా హెూలీ వేడుకల్లో కేరింతలు కొడుతూ గ్రామాల్లో డప్పు చప్పులతో నుత్యాలు చేసుకుంటూ వీధుల్లో తిరుగుతూ ఒకరినొకరు హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రతి సంవత్సరం జరిగే హెూలీ సంబరాలు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మోదుగు పూల రంగుతో పాటు వివిధ రంగులతో తయారుచేసిన రంగుల నీళ్లను ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. మరి కొంతమంది రంగులను చల్లుకుంటూ బైకులపై తిరుగుతూ కేరింతలు కొట్టారు మండలంలో వివిధ రాజకీయ పార్టీలతో పాటు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

# అప్పారెడ్డిపల్లిలో ముగిసిన లక్ష్మినర్సింహుడి బ్రహ్మోత్సవాలు

▶▶ ఈనెల 21 నుండి సోమవారం వరకు వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు ▶▶ పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్న భక్తులు, రాజకీయపార్టీల నేతలు ▶▶ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతుల ఏర్పాటు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 25): వైష్ణవ దేవాలయాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి లక్ష్మినర్సింహ్మస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈనెల 21నుండి నేటి వరకు జరిగిన బ్రహ్మోత్సవాలకు రంగారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, సమీప నల్లగొండ జిల్లాలకు చెందిన భక్తులు , వివిధ రాజకీయపార్టీల నాయకులు , ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కు బడులు తీర్చుకున్నారు. ముగింపు ఉత్సవాల్లో మాడ్గుల జడ్‌పిటిసి సభ్యులు, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ్గుల ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆలయకమిటి, ఉత్సవ కమిటిల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 5గంటలకు రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా పూర్ణాహుతి, చక్రతీర్థం, సాయంత్రం6-30 గంటలకు నాగవెళ్ళి కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి, ఉత్సవ కమిటి సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



# బిజెపి తెలంగాణలో 12 పార్లమెంటు సీట్లను గెలుచుకోబోతోంది

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 25): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 12 పార్లమెంటు నియోజకవర్గాలను గెలిచి భారతీయ జనతా పార్టీ జెండాను తెలంగాణలో ఎగరవేస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియా కు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వాళ్ళ పార్టీ కార్యకర్తలతో మీడియా సమావేశం ద్వారా పార్టీలు మారిన వ్యక్తులకు ఓట్లతో బుద్ధి చెప్పాలని చెప్పి ఆమె పిలుపునిచ్చారని, అది ఎవరికి వర్తిస్తుందో ఒక్కసారి మంత్రి పునః పరిశీలన చేసుకోవాలని కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆమె గత శాసనసభ లో కాంగ్రెస్ పార్టీలో గెలిచి ఎమ్మెల్యేగా ఉంటూనే భారత రాష్ట్ర సమితిలో చేరి మంత్రి పదవి పొందిన సబితా ఇంద్రారెడ్డి, నైతిక విలువలు కోల్పోయిందని ఈనాడు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మా నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పార్టీ మారిన వారిని ఓట్లతో బుద్ధి చెప్పాలని అనడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబానికి ఉన్నటువంటి చరిత్ర, నిబద్ధత, నిజాయితీ, నీతి, భారత రాష్ట్ర సమితి పార్టీకి ఉందా...అని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడిగా ప్రశ్నిస్తున్నానని..? అన్నారు. ఈరోజు పార్లమెంటులో పోటీ చేస్తున్న మీ అభ్యర్థి ఎవరు..? నువ్వు ఎవరిని ఓట్లతో బుద్ధి చెప్పమని అడుగుతున్నావు, అని ప్రశ్నించారు....? భారత రాష్ట్ర సమితి నుండి పోటీ చేసే వ్యక్తి 10 పార్టీలు మారితే నీవు నాలుగు పార్టీలు మారారని మీకు దమ్ము ధైర్యం విశాసం ఉంటే రేపు పార్లమెంటు ఎన్నికలలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెచ్చుకున్న మెజార్టీని నువ్వు నిరూపించుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. మొన్న వచ్చిన మెజార్టీ పార్లమెంట్ ఎన్నికలలో బి ఆర్ఎస్ కు రాకపోతే రాజకీయ సన్యాసాన్ని స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా ఒక్క చేవెళ్ల ప్రాంతంలోనే కాదు తెలంగాణ వ్యాప్తంగా 12 పార్లమెంటు నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరబోతుందని అన్నారు. నరేంద్ర మోడీ, ద్వారా ప్రజలంతా మళ్ళీ నరేంద్ర మోడీకి ఓటు వేయబోతున్నారని, భారత రాష్ట్ర సమితి ఆరిపోయే దీపం అని ప్రజలకు ఆ విషయం తెలుసు, సమాజానికి తెలుసు అని ఆ విషయం మీకు కూడా తెలుసు అని ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తూ అవకాలు చెవాకులతో ప్రజలను మోసం చేసే చర్యలు తీసుకోవద్దని కోలన్ శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# జాతీయకు వర్గ లింగ భేదం లేకుండా అందరికీ దైవ జ్ఞానం అందాలి

## దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 25): జాతి కుల వర్గ లింగ భేదం లేకుండా అందరికీ దైవ జ్ఞానం అందాలని దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ అన్నారు. ఆయన నేతృత్వంలో 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు సోమవారం నాడు ఎస్ పి ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంచి స్కూల్ పక్కన ఆర్ సి ఐ రోడ్డు బాలాపూర్ లో ప్రారంభం అయ్యాయి. వ్యాస గురుపరంపరలో భాగంగా మహర్షి సద్గురు మలయాళ స్వాముల వారు కేరళ రాష్ట్రంలో గురువాయూర్ పుణ్యక్షేత్రానికి సమీపంలో జన్మించారని పాదచారి భారతదేశం అంతా పర్యటించి తిరుమల కొండపై ఓ గర్భ తీర్థంలో 12 సంవత్సరాల ఐదు నెలల పైన తీవ్ర తపమాకరించి ఆత్మసాక్షాత్కారం పొందారని దైవజ్ఞులు తెలిపారు. ఈనెల 26 27 తేదీలలో కూడా 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలు జరుగుతాయని నవగ్రహ యజ్ఞం ఈరోజు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. మాజీ డిజిపి కే.అరవింద్ రావును జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా, కన్వీనర్ కాశెట్టి పాండు గుప్తా మీడియా కన్వీనర్ కే. వెంకటేష్ మేరు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# జాలీగా హోలీ

- సప్త వర్ణాల శోభితమైన పండుగ
- ఈ రంగుల పండుగ మి జీవితాల్లో అభివృద్ధి సంపద ఉండాలి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 25): భాగ్య కళానగర్లో బస్తీవాస్తులు సప్త వర్ణాల శోభితమైన పర్వదినాని పురస్కరించుకొని జాలీగా హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33 వ డివిజన్ భాగ్యకళానగర్లో బస్తీవాసులు మహిళలు పిల్లలు పెద్దలు అంగారంగ వైభవంగా జాలీగా హోలీ పండుగ జరుపుకున్నారు. నిన్న రాత్రి కాముని కాల్చి వసంత శోభ పరిడివిల్లే నూతన వేడుక రంగుల కేళి హోలీ అని పాటలు పాడుకుంటూ కాలనీవాసులు అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి గణేష్, బి కుమార్, మోహన్ నాయక్, టి యాదగిరి, కే. గణేష్, ఏ సత్తయ్య, బి రాజు, శ్రీశైలం, సాయికుమార్,విజయ్, రవి, మాసమ్మ, జయమ్మ, మల్లేశ్వరి, సుజాత,పావని, నిర్మల, అశ్విని, అనంతమ్మ, నరసమ్మ, సంతోష, సరిత చిన్నారులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా హోలీ సంబరాలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 25) ః చేవెళ్ల నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.సోమవారం హోలీ పండుగా సందర్భంగా చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ తదితర మండలాల్లో ప్రజలు హోలిని కన్నుల పండుగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో యువత ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఒకరి నొకరు రంగులు చల్లుకున్నారు. రంగులతో పాటు కోడి గుడ్లతో హోలి వేడుకలను ఉత్సహంగా నిర్వహించుకున్నారు. అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిదులు సమక్షంలో సోమవారం అర్థరాత్రియే కాముని దహనం నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# హోలీ రోజు నందుపల్లిలో విషాదం

## ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి25): హోలీ పండగ రోజున నందుపల్లి గ్రామంలో విషాదం సంఘటన మహేశ్వరం పోలీసు స్టేషన్ పరిధిలో చటుటు చేసుకున్నంది. సిఐ చేపిన వివరాల ప్రకారం

# డిండిలో ఘనంగా హోలి వేడుకలు

## రంగులతో యువత కేరింతలు– నృత్యాలు





డిండి, మేజర్‌న్యూస్ ; హోలి పండుగ సందర్భంగా సోమ వారం డిండి మండల పరదిలో, ముఖ్యంగా మండల కేంద్రంలో హోలి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా యువతి యువ కులు తమ తమ మిత్రులతో కలిసి రంగులు పూసుకుంటు హోలి సంబరాలను జరుపుకు న్నారు. అలాగే మండల పరది లోని చేర్కుపల్లి, కందుకూర్, తౌక్లాపూర్ గోనబోయినపల్లి, ఎర్రారం, టి. గౌరారం గ్రామాల్లో యువత పెద్ద ఎత్తున హోలి పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంలో శ్రీశైలం హైద్రాబాద్ ప్రదాన రహదారి రాజీవ్‌చౌక్ వద్ద యువత డిజేల ఏర్పాటుతో నృత్యాలు చేస్తు కేరింతలు కొడుతు రంగులు చల్లుతు ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువత, ప్రేస్ మిత్రులు స్తానిక యస్.ఐ రాజును కలిసి హోలి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మశ్చ్యకార్మిక సంఘం అధ్యక్షులు మేకల కాశన్న, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, సిపిఐ మండల నాయకులు బోల్లే శైలేష్, బాజాపా నాయకులు ఎ.టి. కృష్ణ, కాంగ్రేస్ నాయకులు వావిల్ల సాలయ్య, యుఎ కులు గడ్డమీది సాయి, జయవర్దన్, చంద్రయ్య, గుర్రం సురేష్, పర్వతాలు, విజయ్ కుమార్, మల్లయ్య, పురుశోత్తమ్, చేన్నయ్య, పర్వతాలు, గోవర్దన్ ప్రేస్ మిత్రులు పాల్గోన్నారు. హోలి సందర్బంగా మండల వ్యాపితంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా యస్.ఐ. రాజు తన సిబ్బందితో కలిసి పర్యవేక్షన నిర్వహించారు.

**కోదాడ టౌన్ :** కుల, మత సామరస్యానికి ప్రతీక హోలీ పండుగ అని రిటైర్డ్ టీచర్



చిల్లంచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. భవానీనగర్ లో ముడియాల భారతరెడ్డి వీధిలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. చిల్లంచర్ల నాగలక్ష్మి, చిట్లా స్ఫూర్తి, శ్రీకాంత్ రెడ్డి, మానస, సీత, సఫియా, గగన్ తేజ్, చైతన్యరెడ్డి, భవిత్ రెడ్డి, నాగేంద్ర, సంజయ్ పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** శ్రీమన్నారాయణ కాలనీలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.







చిన్నారులు ఉల్లాసంగా వేడుకలు జరిపారు.

**కోదాడ రూరల్ :** 30వ వార్డులో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ పాల్గొన్నారు. చిన్నా పెద్ద



తేడా లేకుండా అందరూ సంబరంగా రంగులు చల్లుకున్నారు.

**మేళ్లచెరువు :** హోళీ పండుగ అనగానే అందరికీ గుర్తుకు వచ్చే ఒక విషయం ఎన్ని



ఉన్న ఈ ఒక్క రోజు ఒక్క రంగుతో దగ్గరకు వస్తారు. అనురాగాలు, మమకారాలు దగ్గరికి రాణిస్తారు. మేళ్లచెరువు పరిధిలో హోళీ పండుగ ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా నవ్వులతో చిందిస్తూ మమకారంతో పలకరిస్తూ జీవితాన్ని రంగుల మయం కావాలని కోరుకుంటూ మేళ్లచెరువు మెయిన్ రోడ్డుపై వేడుకలు నిర్వహించారు.

# ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నర్సింహ్మారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, పర్రెపాటి యుగేందర్, ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొగర్రాయిలో కొనసాగుతున్న సంతాన వేణుగోపాలస్వామి

## వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు









కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : తొగర్రాయిలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్స వాలు కొనసాగుతున్నాయి. దేవతా ఆహ్వానం, మండప పూజలు, భేరి పూజ, హోమం, ధ్వజారోహణ నిర్వహిం చారు. సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదం అంద జేశారు. ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ యాదా వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు యాదా రమేష్, శ్రీనివాసరావు, నరసింహారావు, సురేష్, నందుల శాస్త్రి, హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, వీరబాబు పాల్గొన్నారు.

# అఖిల భారత అయ్యప్ప స్వామి దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : అఖిల భారత అయ్యప్ప స్వామి దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా అన్నదానం నిర్వహించారు. మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి పాల్గొని అన్నదానం ప్రారంభించారు. నాగరాజు, చంద్రశేఖర్, స్వామి పుల్లయ్య, బత్తిని కృష్ణ, వెంకటేష్, అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, వాసు, రవి, కోటేశ్వరరావు, బుజ్జి, చలిగంటి లక్ష్మణ్, రమణ, గురుస్వాములు పాల్గొన్నారు.





# కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారము ఆలయ చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవంలో కళ్యాణకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని తిలకించారు. అనంతరము మహాన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ మోటే రజిత రాజు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, దేవాలయ ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్ కుమార్, వేశాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గుణిగంటి సుభాష్ గౌడ్, పెద్దల ముత్యాలు, సైదుగాని రాములు, బత్తుల బాలాజీ, పోనమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేశం, గోశిక శివకుమార్, జినుకల కుమార్, శ్రీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్, జినుకల శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, కర్నాటి గణేష్, చేరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి, చేరాల మహేందర్, దేవాలయ అర్చకులు గిరిదిరాచార్యులు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# దేవరకొండలో హోలీ సంబరాలు



దేవరకొండ డివిజన్ మేజర్ న్యూస్ః దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, చిన్నారులు, రంగులు చల్లుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో డీజే పాటలకు డాన్సులు చేసి సందడి చేశారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయంగా సాగాలని ఆకాక్షించారు. హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# బిజెపి పట్టణ కమిటీ ఎన్నిక

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూరు పట్టణ బిజెపి కమిటీని సోమవారం స్థానిక ఎస్వీం పాఠశాలలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పట్టణ అధ్యక్షులు పొచం సోమయ్య తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శులుగా చేకూరి మల్లేష్, ఆరే శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మరాఠీ అంజయ్య, ముత్తినేని తిరుమలేష్, కార్యదర్శులుగా కందుకూరి ప్రకాష్, బీసు మధు, మామిడాల యాకేష్, సోషల్ మీడియా ప్రతినిధిగా దశరథను ఎన్నుకోగా, కార్యవర్గ సభ్యులుగా అన్నెపు సత్యనారాయణ, నెల్లికొండ మత్స్యగిరి, గొడుగు చంద్రమౌళి, పోల్కం శివ, బత్తుల యాదగిరి, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా దంతూరి భాను, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా ఎడ్ల రాము, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా మాసిరెడ్డి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగా దేశబోయిన రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీకి పరిశీలకులుగా జిల్లా నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, దొంతి నర్సింహ్మారెడ్డి, గౌరు శ్రీనివాస్, ఎస్ మనోహర్ పాల్గొన్నారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వచ్చిన ఆదాయం 43,15,101.

# అంకిరెడ్డిగూడెం 28వ నూతన బూత్ కమిటీ ఎన్నిక



చౌటుప్పల్ మేజర్ న్యూస్ః చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామంలో బిజెపి 28వ బూత్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి భువనగిరి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పర్నే శ్రీను రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీని మూడవ సారి ప్రధానమంత్రిగా చేయడం కోసం మన మండలంలోని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ని అఖండ మెజార్టీతో మోడీకి మద్దతుగా పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి నూతన కమిటీని వేయడం జరిగింది. 28వ బూత్ అధ్యక్షులు ః పాలెం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ః ఓర్సు రాజు, ఉపాధ్యక్షులుగా కాకులారం శ్రీకాంత్ రెడ్డి, బత్తుల మహేష్ గౌడ్, కార్యదర్శులుగా వలందాసు మహేష్ గౌడ్, సప్పిడి లింగారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మిర్యాల రవి, కాకులారం మల్లారెడ్డి, పర్నే రామచంద్రారెడ్డి, గిరిజ, బాలరాజు దండుగుల యాదయ్య, గంగిరెడ్డి లింగారెడ్డి గోశెట్టి ఈశ్వరప్ప గంగిరెడ్డి వినయ్ రెడ్డి బడుగు హరినాథ్ నల్ల ఉదయ్ కుమార్, బత్తుల భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన కొండూరు శ్రీనివాస్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హోలీ సందర్భంగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్‌ని కలిసి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా నాయకులు కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, గోడకండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు అకుతొట నరసింహ, చింతపల్లి మండల నాయకులు మామిడి పరమేష్, రాచమల్ల మంజు, దేవరకొండ నియోజకవర్గం నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## ఎస్ఐ అజయ్ కుమార్




నడిగుడెం, మేజర్ న్యూస్;త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే క ఠినమైన చర్యలు తప్పవని ఎస్ఐ జి అజయ్ కుమార్ తెలిపారు సోమవారం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేశారు మండలం ఖమ్మం వరంగల్ సూర్యాపేట నల్లగొండ జిల్లా సరిహద్దులకు అనుకొని ఉన్నందున ప్రతిరోజు పోలీసులతో గట్టి నిఘ పెట్టిపూట గుంపులు గుంపులుగా గ్రామాలలో సంచరించిన వాహనాల్లో డబ్బు మాదకద్రవ్యాలు తరిలించినా ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు ఎదురు కోవాల్సి ఉంటుందని ఆయన హె చ్చరించారు .ఆయన వెంట సిబ్బంది సురేష్ ఉన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొడారి వెంకటేష్



రామన్నపేట, మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యునిగా మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కోడారి వెంకటేష్‌కు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి బిజెపి భువనగిరి జిల్లా కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ (జై శ్రీరామ్) మాట్లాడుతూ, జిల్లాలోని రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రైతులకు అండగా ఉంటానని, ఆయన తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు,కోడారి వేంకటేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.